# రిలాక్స్... రిలాక్స్...

సూర్యప్రసాదరావు

''మా బాబు పట్టపగలు దెయ్యం కనిపిస్తుందంటున్నాడు డాక్టర్'' పది సంవత్సరాల బాబును క్లినికల్ హిప్నటిస్ట్‌కు చూపించారు ఆ బాబు తల్లిదండ్రులు.

భయం భయంగా కాళ్ళూ, చేతులు ముడుచుకుని బిత్తరచూపులు చూస్తున్న వాడిని ఆయన ప్రశ్నించాడు.

''బాబూ! దెయ్యం కనబడుతోందా? ఎక్కడ కనబడుతోంది? ఎలావుంది? మగ దెయ్యమా? ఆడ దెయ్యమా?''

''అదిగో... అక్కడ కనబడుతోంది. ఆడ దెయ్యమే'' బాబు తర్జనితో చూపించాడు.

''అక్కడంటే? ఆ కప్‌బోర్డ్‌మీద కనబడుతోందా?''

''ఆ కప్‌బోర్డ్ ఎక్కి కూర్చుంది. తెల్లచీర, తెల్ల జుట్టు, ఎత్తు పళ్ళు, చేతిలో కర్ర. ఇదిగో ఇటే వస్తోంది'' భయంభయంగా అన్నాడు.

''దెయ్యం పారిపోయేట్టు చేస్తాను. నా మాట వింటావా?'' హిప్నటిస్ట్ అడిగాడు.

బాబు ముఖంలో ఏదో ఆశ. వింటానన్నట్లు తలూపాడు.

''అలా బల్లమీద పడుకో. కళ్ళు మూసుకో. నేను చెప్పేది జాగ్రత్తగా విను.''

బాబు బల్లమీద పడుకున్నాడు. కళ్ళు మూసుకున్నాడు.

''అమ్మా! దెయ్యం కనబడుతోంది'' అంతలోనే కళ్ళు తెరిచాడు.

''నేనున్నాగా. దెయ్యాన్ని తరిమివేయడానికి. కళ్ళు మూసుకో. నేను చెప్పేది జాగ్రత్తగా వింటే దెయ్యం పారిపోతుంది.''

హిప్నటిస్ట్ భరోసాతో బాబు లొంగిపోయాడు.

''నువ్వు నిద్రపోతున్నావు. హాయిగా నిద్రపోతున్నావు. ప్రశాంతంగా నిద్ర పోతున్నావ్.. హాయిగా.. ఎంతో హాయిగా- ప్రశాంతంగా.. ఎంతో ప్రశాంతంగా నిద్రపోతున్నావ్.. రిలాక్స్...రిలాక్స్..రిలాక్స్'' హిప్నటిక్ సజెషన్స్ ఇవ్వడం మొదలుపెట్టాడు.

బాబు మెల్లగా ట్రాన్స్‌లోకి జారిపోయాడు.

''ఇప్పుడు చెప్పండి అసలేమయ్యిందో?'' హిప్నటిస్ట్ దుర్గాప్రసాద్ అడిగాడు.

తండ్రి చెప్పబోతుంటే తల్లి వారించింది.

''ఫర్వాలేదు. మీరు చెప్పేదేదీ బాబుకు వినిపించదు. వినిపించినా అది రిసీవ్ చేసుకోలేడు. జరిగిందేదో జరిగినట్లు చెప్పండి. ఈ దశనే ట్రాన్స్ అంటారు. ఇదే సుప్తావస్థ. హాయిగా, ప్రశాంతంగా నిద్రపోతున్న బాబుకు మన మాటలేవీ వినిపించవు. ఫర్వాలేదు. మీరు చెప్పండి'' దుర్గాప్రసాద్ హామీ ఇచ్చాడు.

''అపెండిసైటిస్ ఆపరేషన్ అయిన తరువాత కుట్లు విప్పే సమయంలో మొదటిసారిగా బాబు భయపడ్డాడు. ఇంట్లో ఒంటరిగా మధ్యాహ్నం టీవీ చూస్తున్నాడుకదా అని మాగన్నుగా నడుంవాల్చి చిన్న కునుకు తీసానో లేదో 'అమ్మో...దెయ్యం...దెయ్యం' అన్న కేకలు వినిపించాయి. లేచి చూతునుకదా భయంతో వణికిపోతున్నాడు'' తల్లి వివరంగా చెప్పింది.

''ఇటీజ్ యాక్ యిల్యూజన్'' దుర్గాప్రసాద్ విశ్లేషించనారంభించాడు. ''ఆపరేషన్‌లో అవసరానికి మించిన మోతాదులో యాంటీ బయాటిక్స్ బాబు మెదడుపై ప్రభావాన్ని చూపించి వుంటుంది. అందుకే కుట్లు విప్పుతున్నప్పుడే గాబరాపడ్డాడు. ఒంటరిగా టీవీలో చూచిన దెయ్యం జ్ఞాపకాలలో రికార్డు అయిపోయింది. అక్కడినుండి బాబు ఆలోచనలు ముందుకు సాగడంలేదు. ఫలితం దెయ్యం అంటూ భయపడిపోవడం. ఆ యిల్యూజన్‌ని అంటే ఆ భ్రమను చెరిపివేస్తే నార్మల్ అయిపోతాడు.''

''ఇది సంభవమా డాక్టర్?'' తండ్రి ఆశగా అడిగాడు.

''సంభవమే. రికార్డింగ్ సమయంలో టేప్‌మీద ఎక్కడో ఒకచోట ఒక అపస్వరం రికార్డు అవుతుంది. టేప్‌ను రీవైండ్ చేసి అపస్వరాన్ని చెరిపేసి సుస్వరాన్ని రికార్డు చేయవచ్చు. ఇదీ అంతే. బాబు ఆలోచనలు ఆ సంఘటన జరిగిన రోజుకు తీసుకెళ్ళి ఆ దెయ్యం జ్ఞాపకాన్ని చెరిపేస్తే సాధారణ మనిషి అయిపోతాడు. ఇంతకూ ఆ సంఘటన జరిగి ఎంతకాలమైంది?'' హిప్నటిస్ట్ ప్రశ్నించాడు.

''దాదాపు పదిహేనురోజులైంది'' తల్లి చెప్పింది.

''ఖచ్చితంగా చెప్పండి. ఏ వారమో, ఏ తేదో, ఏ సమయంలో దెయ్యం కనిపించిందో?''

''ఆ రోజు గురువారం. పద్దెనిమిదవ తేదీ మధ్యాహ్నం రెండుగంటలు. దెయ్యం దెయ్యం అని బాబు అరుస్తుంటే గబుక్కున మెలకువ వచ్చింది.''

ట్రాన్స్‌లో వున్న బాబు జ్ఞాపకాల్ని ఆ రోజుకు వెనక్కి తీసుకువెళ్ళేలా సజషన్స్ ఇవ్వడం మొదలుపెట్టాడు.

''ఆ రోజు గురువారం, పద్దెనిమిదవ తేదీ, మధ్యాహ్నం రెండుగంటలు. నువ్వు టీవీ చూస్తున్నావు...టీవీ చూస్తున్నావ్.''

వెంటనే బాబు ఉలిక్కిపడ్డాడు.

అక్కడ పాజిటివ్ సజెషన్స్ ఇవ్వడం ఆరంభించాడు.

''నువ్వు చూసింది దెయ్యంకాదు, కేవలం ఫొటో మాత్రమే. ఒక ఛాయాచిత్రం మాత్రమే. భయపడాల్సిన అవసరంలేదు. భయపడాల్సిన అవసరం లేదు. అది కేవలం భ్రమ...భ్రమ... , బావన... బావన... భయంలేదు. భయంలేదు.''

బాబులో ఉలికిపాటు తగ్గింది.

మళ్ళీ సజెషన్స్ ఇచ్చాడు.

''క్రమంగా భయం పోతోంది. భయం పోయింది. మనసు ప్రశాంతంగా వుంది. మనసు హాయిగా వుంది. మళ్ళీ ఈ రోజు గురువారం. రెండవతేదీలోకి వస్తున్నావు. వచ్చేస్తున్నావు. వచ్చేసావ్!''

కౌంట్‌డౌన్ మొదలుపెట్టి బాబును ట్రాన్స్‌లో నుండి లేపాడు.

బాబు ముఖం ప్రశాంతంగా వుంది. భయాందోళనలు తగ్గినట్టు కనిపిస్తున్నాడు.

''ఇక బాబును ఇంటికి తీసుకెళ్ళండి. మూడు నాలుగు సిటింగ్‌లు చేస్తే పూర్తి మామూలు మనిషైపోతాడు'' హిప్నటిస్ట్ సెలవు ఇచ్చేసాడు.

మూడో సిటింగ్‌కు ముందే బాబులో భయాందోళన బయలుదేరింది. దెయ్యం భావన అంతర్గతమైన నేపధ్యంలో చదవాలనిపించకపోవడం, హాయిగా తిరగాలనిపించడం, ఏదైనా పని చేసుకుని బ్రతకాలనిపించడం మొదలైనాయి.

''అమ్మా! నేవెళ్లిపోతా. హాయిగా పని చేసుకు

బ్రతుకుతా. నాకు చదువువద్దు, పుస్తకాలువద్దు'' చదివే పుస్తకాలు విసిరేసి గేటు తీస్తున్న బాబును వంట పని వదిలేసి వచ్చిన తల్లి గట్టిగా పొదివి పట్టుకుంది.

''ఎక్కడికి వెళ్తున్నావురా కన్నా?''

''ఎక్కడికో'' అయోమయంగా అన్నాడు.

''ఎందుకురా?''

''అదిగో అలా సుతారి పని చేసుకుంటూ సంపాదిస్తా. మిమ్మల్ని పోషిస్తా'' ఎదురుగా బిల్డింగ్ కట్టుబడిలో కూలి పని చేస్తున్న పిల్లలను చూపించాడు.

''నువ్వు వెళ్ళవద్దులే కన్నా'' తల్లి బ్రతిమాలింది.

''నేను వెళ్లిపోతానమ్మా. వెళ్లిపోతా...వెళ్లిపోతా...''

బాబు గేటు తీస్తున్నాడు. ఆమె అడ్డు పడుతోంది. లాభంలేదని పగలే గేటుకు తాళం వేసేసింది.

తండ్రి రాగానే విషయమంతా చెప్పింది.

రెండురోజులు కంటికిరెప్పలా బాబును చూసుకోవడంతోనే కాలం గడిచిపోయింది.

మూడో సిటింగ్‌లో ఈ విషయం చెప్పారు.

''హిప్నాసిస్ ట్రీట్‌మెంట్ సమయంలో మానసిక సంఘర్షణ వుంటుంది. ఒక భావం అంతర్ధానమైతే మరో భావం ప్రవేశించేలోపు అతి సున్నితమైన మానసిక స్థితి ఏర్పడుతుంది. ఆ సమయంలో కొంచెం జాగ్రత్తగా ఉండాలి. మీ కన్నుగప్పి బాబు బయటకు పోకుండా ఉండడానికి అతనిని నాలుగుసంవత్సరాల చిన్నపిల్లవాడిగా చేసేస్తాను'' దుర్గాప్రసాద్ చెప్పాడు.

''అంటే?'' తల్లిదండ్రులిద్దరూ ఒకేసారి ప్రశ్నించారు.

''అంటేనా? ఏజ్ రిగ్రేషన్. బాబు వయస్సు తగ్గించివేయడం. అతన్ని పసివాని మానసిక వయస్సులోకి పట్టుకు వెళ్తాను. అప్పుడు చిన్నపిల్లవాడిలా ఇంట్లోనే వుంటాడు. బయటకు వెళ్తాననడు. అలా పది పదిహేనురోజులుండి క్రమంగా అసలు వయస్సులోకి పట్టుకురావచ్చు'' హిప్నటిస్ట్ విశ్లేషించాడు.

''అది సంభవమా డాక్టర్?'' తల్లి అడిగింది.


''చెప్పండి. బాబు ఎవరి దగ్గర బాగా చేరికగా వుంటాడు. వారిని అంటి పెట్టుకుని ఉండేటట్లు మానసిక స్థితిని మార్చివేస్తాను.''

''నా దగ్గరే. బాగా చేరిక. వాడు నన్ను వదిలిపెట్టి వెళ్లడు'' తల్లి అన్నది.

''అయితే మీ చుట్టూ తిరిగేటట్లు చిన్నపిల్లవాని మనస్తత్వం కల్పిస్తాను.''

అప్పటికే ట్రాన్స్‌లోకి వెళ్లిపోయిన వాడికి సజెషన్ ఇవ్వనారంభించాడు.

''నీ వయసు తొమ్మిది సంవత్సరాలలోకి క్రమంగా వెళ్లిపోతోంది. ఎనిమిది... ఏడు...ఆరు... ఐదు... నాలుగు సంవత్సరాల వయుస్సులోకి వెళ్లిపోతున్నావ్. నీకు ఇప్పుడు నాలుగుసంవత్సరాలు. సరిగ్గా నాలుగుసంవత్సరాలు. నువ్వు మీ మమ్మీని పిలుస్తున్నావు. మమ్మీ...మమ్మీ...''



''అమ్మా...'' ట్రాన్స్‌లోంచి వచ్చిన బాబు పిలుపుతో తల్లి ఉలిక్కిపడింది. నాలుగేళ్ళ వయసులో సరిగ్గా అలాగే పిలిచేవాడు.

బాబును ట్రాన్స్ నుండి బయటకు రప్పించాడు.

''మరో రెండుసిటింగ్‌ల దాకా బాబు చేష్టలు చూచి బాధపడకండి. అదే ఏజ్ రిగ్రేషన్ మహిమ. చిన్నపిల్లవాడిలా బిహేవ్ చేస్తాడు'' హిప్నటిస్ట్ హెచ్చరించాడు.

తండ్రి, అక్క, అన్న ఇంట్లో వున్నంతసేపు బాబు అసాధారణ ప్రవర్తన చూపించలేదు. అందరూ భోజనాలు చేసి వెళ్లిన తరువాత గేటుకు తాళంవేసి ఆమె స్నానానికి వెళ్లడంతో ప్రారంభమైంది.

తలుపు కొట్టిన చప్పుడుకు ఉలిక్కిపడింది.

''ఎవరూ?''

''అమ్మా! నన్ను కూడా తీసికెళ్లవూ?''

''ఉండరా కన్నా. వస్తున్నా'' బాబు గొంతు గుర్తుపట్టింది.

''తాయిలా పెలతావా? పప్పులు పెలతావా? బెల్లం పెలతావా?'' చిన్నపిల్లవాడిలా మాట్లాడుతున్నందుకు క్షణకాలం ఆశ్చర్యపోయినా హిప్నటిస్ట్ మాటలు జ్ఞాపకం వచ్చాయి.

''పెడతానురా కన్నా తప్పకుండా పెడతా. పప్పులు పెడతా, బెల్లం పెడతా, తాయిలం పెడతా. ఆడుకోమ్మా రెండు నిముషాల్లో వచ్చేస్తాగా.''

త్వరగా స్నానం ముగించి బయటకువచ్చిన ఆమె ఆడుకుంటున్న బాబును చూసి ఆశ్చర్యపోయింది.

తలగడను పొట్టకింద పెట్టుకుని చిన్నపిల్లవాడిలా బంగురుతున్నాడు. కాసేపు కాళ్ళు చేతులపై నడుస్తున్నాడు. కాసేపు బుడిబుడి అడుగులు వేస్తున్నాడు. ఆమె బట్టలు మార్చుకుందామంటే ఆమె వెంటే ఉపగ్రహంలా తిరుగుతున్నాడు.

అప్పుడామెకో ఆలోచన వచ్చింది. 'బొమ్మలు వాడి ముందువేస్తే ఎలా వుంటుందో?'

చిన్నప్పుడు వాడు ఆడుకుని అటకెక్కించిన బొమ్మలన్నీ క్రిందకు దింపింది. బాబు ముందు వేయడం ఆలస్యం వాటితో ఆడుకోవడం మొదలుపెట్టాడు.

అప్పుడే ఆమెకు రిలీఫ్.

మరుసటి సిటింగ్‌లో ఈ విషయం పూస గుచ్చినట్టు చెప్పింది.

''ఈ సిటింగ్‌లో బాబు వయసు రెండుసంవత్సరాలు పెంచుతాను. అరగంటకు సంవత్సరం చొప్పున రెండుసంవత్సరాల వయసులో ఏమయినా భయపడ్డాడేమో చూద్దాము.''

బాబును ట్రాన్స్‌లోకి తీసుకెళ్లిన తరువాత గంట

## అహ్మదాబాద్ గాలిపటాలు

పశ్చిమ భారతంలో వున్న గుజరాత్‌లోని గాలిపటాల తయారీ పరిశ్రమలో దాదాపు 50,000 మంది పనిచేస్తున్నారు. ఇది గృహపరిశ్రమ అయినందువల్ల దాదాపు 80 శాతం మంది మహిళలే ఈ పనిలో పాల్గొంటున్నారు. ఒక్క అహ్మదాబాద్ నగరంలోనే దాదాపు 30 మిలియన్ గాలిపటాలు పెద్దఎత్తున తయారవుతాయి.

## సాలీడు దారాల గట్టిదనం

మైక్రోస్కోప్స్, టెలిస్కోప్స్ ఇంకా టెలిస్కోపిక్ గన్ సైట్స్ లాంటి పరికరాలకు చెందిన దూరదర్శినిలో కంటికి సమీపంలో ఉన్న కటకానికి అడ్డగీతలు వేసేందుకు సాలెపురుగు అల్లికలోని సిల్క్‌దారం యొక్క పలుచని పోగులు ఉపయోగపడతాయి. ప్రసిద్ధ జీవశాస్త్ర పరిశోధకుడు 'జీన్‌హెన్రీఫాబ్రీ' సాలెపురుగు తన నోటినుంచి వచ్చే నూనె వంటి ద్రవాన్ని తన కాళ్ళకు పూసుకుంటుందని కనిపెట్టాడు. దీనివల్ల తను ఎవరికీ చేజిక్కకుండా జిగురుతో కూడిన గూటిని అల్లగలుగుతుంది. ఒక అంగుళం మందం గల సాలెపురుగు గూటిలోని సిల్క్‌దారం 74 టన్నుల వరకు పట్టు కలిగివుంటుంది. ఇనుముతో తయారు చేసిన ఒక అంగుళం త్రాడు కంటే ఇది మూడురెట్లు గట్టిగా వుంటుంది.

## డబ్బుకు బదులుగా ఉప్పు

చాలాకాలం క్రిందట ఉప్పు అమూల్యంగా వుండి, అరుదుగా లభించేది. దీన్ని డబ్బుక్రింద చెలామణి చేసేవారు. సీజర్ సైనికులు తమ వేతనంలో కొంత భాగాన్ని సాధారణ లవణం రూపంలో పొందేవారు. ఈ వేతన భాగాన్ని 'సాలరియం' అని పిల్చేవారు. ఈ మాటనుండే 'శాలరీ' అనే పదం ఉద్భవించింది. ఇప్పటికి కూడా కొన్ని దక్షిణ సముద్ర దీవుల్లోనూ, ఆఫ్రికాలోనూ, మరికొన్ని ఇతర ప్రదేశాల్లోనూ 'ఉప్పు'ను మారకపు సాధనంగా వాడుకుంటున్నారు.

- జి.ఎస్.

గడిచింది.

అతని ముఖంలో పూర్వపుపసితనపు ఛాయలు మాయమైనాయి. కానీ అతని ఆలోచనలన్నీ ఇంకా అమ్మ చుట్టూనే తిరుగుతున్నాయి.

తొమ్మిది సంవత్సరాలలోకి వచ్చేసరికి బాబు ఉలిక్కిపడ్డాడు.

''బాబూ! ఏమైంది?'' హిప్నటిస్ట్ బాబును ప్రశ్నించాడు.

''అదిగో దెయ్యం. చీకటిలో జుట్టువిరబోసుకుని నైటీ వేసుకుని అదిగో..నావైపే వస్తోంది. దెయ్యం...దెయ్యం'' బాబు గాబరా పడుతున్నాడు.

''ఎవరో ఒక స్త్రీ. ఆమె దెయ్యంకాదు...దెయ్యం కాదు...దెయ్యంకాదు'' సజెషన్స్‌తో ట్రాన్స్‌లోకి పట్టుకుపోయాడు.

''ఇప్పుడు చెప్పండి మాడమ్! మీ ఇంట్లో మీరు తప్పితే ఎవరైనా ఆడవాళ్ళున్నారా?''

''లేరండీ'' తల్లి సమాధానం చెప్పింది.

''ఎవరో...ఆడ దెయ్యం జుట్టు విరబోసుకుని,నైటీ వేసుకుంది అంటున్నాడు. సంవత్సరం క్రితం అటువంటి సంఘటన ఏదైనా జరిగిందేమో గుర్తుకు తెచ్చుకోండి.''

హిప్నటిస్ట్ ఆమెను ఆలోచనలోపడవేసాడు.

''ఎప్పుడో ఒకసారి...'' ఆమె జ్ఞాపకం తెచ్చుకుంటోంది ''వాడు ఒకడే బెడ్‌రూంలో నిద్రపోతున్నాడు. బాత్రూంకని బయలుదేరి వాడికి ఎక్కడ నిద్రాభంగం అవుతుందోనని బెడ్ లైట్ ఆర్పివేసి జుట్టు విడిపోతే ముడుచుకోకుండానే వాడి ముందునుండే నెమ్మదిగా వెళ్లా. అదే సమయంలో వాడికి మెలకువ వచ్చి ఉండాలి. చీకటిలో నన్ను చూసి దెయ్యం అనుకున్నాడు...భగవాన్!'' బాధగా కణతలు నొక్కుకుంది.

''అయితే జరిగింది అదన్నమాట'' తండ్రి విచారంగా అన్నాడు.

''ఇంట్లో నేనుతప్పితే మరో ఆడవారు లేరు. రాత్రి పూట నేను నైటీ వేసుకుంటాను అంతా నా దురదృష్టం. నన్ను చూచే నాబాబు దెయ్యం అనుకున్నాడు'' ఆమె కళ్ళ వెంట నీళ్ళు పెట్టుకుంది.




''మీరు బాధపడకండి మేడమ్'' హిప్నటిస్ట్ ఊరడించాడు. ''ఆ సంఘటన యాధృచ్ఛికం. నిద్రాభంగం కలగకుండా లైట్ ఆర్పడం, ఆ సమయంలో బాబుకు మెలకువ రావడం, ఉలిక్కిపడడం ఇట్ యాజ్ యాన్ ఎక్సిడెంట్. సజెషన్స్ ఇస్తానుగా. కంగారుపడకండి.''

పాజిటివ్ సజెషన్స్‌తో బాబులో దెయ్యం జ్ఞాపకాన్ని శాశ్వతంగా చెరిపేసాడు.

''ఫీజు ఎంత ఇవ్వమంటారు డాక్టర్! మీ ఋణం తీర్చుకోలేం. సంతోషంగా మీరెంత కోరితే అంత ఇస్తాను. మా బాబును మామూలు మనిషిని చేసి మాకు అందించారు'' తండ్రి సంతోషంగా అన్నాడు.

''సిటింగ్‌కు ఇంతని మీరు ఇచ్చింది చాలు. ఇంకొక పైసా కూడా తీసుకోను. ఈ కేసును నేనొక ఛాలెంజ్‌గా తీసుకున్నాను. పిల్లవాడి మనస్సుతో ఆడుకోవడం చాలా ప్రమాదం. ఏమాత్రం అజాగ్రత్తగా వున్నా మతి చలించే అవకాశం వుంది. దానినే అసిధారవ్రతం అంటారు. ఈ వ్రతంలో నేను విజయం సాధించగలిగాను. నాకు వృత్తిపరంగా తృప్తి లభించింది. నాకు మీరింక ఫీజేమీ ఇవ్వనవసరంలేదు. వీలుంటే నెలకోసారి బాబును తెచ్చి చూపించండి. కొద్దికాలం అతని మనస్తత్వాన్ని అబ్జర్వేషన్‌లో వుంచాలి'' చిరునవ్వుతో హిప్నటిస్ట్ అన్నాడు.

''అయితే ఎక్స్‌ట్రా ఫీజు ఇవ్వనవసరం లేదంటారు'' తండ్రి అడిగాడు.

''అడిగినా ఫీజు ఇవ్వని వాళ్ళున్న ఈ సమాజంలో వద్దన్నా మీరు ఫీజు ఇస్తాననడం విచిత్రంగా వుంది.''

''అడిగినా ఫీజు ఇవ్వని వాళ్ళుంటారా?'' తల్లి అడిగింది.

''మరి వాళ్ళ నుండి ఫీజు ఎలా వసూలు చేస్తారు?'' తండ్రి ప్రశ్నించాడు.

''కోడ్ హిప్నాసిస్ అనే ఒక ప్రక్రియ వుంది. దాని ద్వారా ఫీజు వసూలు చేయవచ్చు. మీరు గమనిస్తూ వుండండి. ఐదు నిముషాల్లో మీకో విచిత్రం చూపిస్తాను. హరీష్! బయటనున్న పేషెంట్‌ను రమ్మనమను'' తమ్ముడికి పని పురమాయించాడు.

నడివయసులో, డబ్బున్న వ్యక్తిలా కనిపించే అతను లోపలికి వచ్చాడు. హిప్నటిస్ట్ ప్రక్కనున్న స్టూలుపై కూర్చున్నాడు.

''నమస్తే డాక్టర్!''

''హలో! హౌ ఆర్ యూ. హలో..హౌ ఆర్ యూ. రెండువందలుంటే ఇస్తారా?''

వెంటనే మారు మాట్లాడకుండా అతను రెండువందలు తీసి ఇచ్చేసాడు.

''మరో సిటింగ్‌కు ఎప్పుడు రమ్మంటారు?'' అతను అడిగాడు.

''అరగంట తరువాత... ఈ కేసు అయిపోయిన తరువాత రండి. అందాకా బయట కూర్చోండి. థాంక్యూ థాంక్యూ వెరీమచ్.''

అతను బయటకెళ్లిపోయాడు.

''డాక్టర్! అడగగానే రెండువందలు ఇచ్చేసాడు. ఇదెలా సాధ్యం?'' తండ్రి అడిగాడు.

"అదే విచిత్రమంటే. రెండు మూడు సిటింగ్‌లు జరిగాయి. ఫీజు అడిగితే రేపు అంటాడు మాపు అంటాడు. డబ్బున్నవాడే. ఇలా వుండా అని ట్రాన్స్‌లోనే కోడ్ హిప్నాసిస్ సజెషన్స్ ఇచ్చాను. 'హలో హౌ ఆర్ యూ' అని రెండుసార్లు అని తరువాత డబ్బు అడిగిన వెంటనే తీసి ఇచ్చేస్తాడు. అలాగే నాకు ఇవ్వవలసిన ఫీజు అంతా వసూలు చేసాను. నేనూ ఈ వృత్తిమీదే జీవించేవాడినికదా'' హిప్నటిస్ట్ సందేహ నివృత్తి చేసాడు.

"హలో హౌ ఆర్ యూ అని ఎవరు పలకరించి డబ్బు అడిగినా ఇచ్చేస్తాడా?'' తల్లి సందేహం వెలిబుచ్చింది.

"లేదు మాడమ్. నేను అడిగితేనే ఇస్తాడు. అతని ఆలోచనలు నా వాయిస్‌కు ట్యూన్ అయి వున్నాయి.''

"మీరు దానిని ఎక్స్‌ప్లాయిట్ చేయవచ్చుగా. వేలకువేలు డబ్బు గుంజవచ్చుగా?'' తండ్రి అనుమానంగా అడిగాడు.

"అలా చేయను. నిర్మాణాత్మకంగా మరొకరికి హాని కలిగించే విధంగా ఈ విద్యను ఉపయోగిస్తానని నా గురువు ముందు ప్రమాణం చేశాను. దానిని ఎట్టి పరిస్థితిలోనూ అతిక్రమించను. దుర్వినియోగం చేయను'' స్థిరంగా చెప్పాడు.

"ఈ హిప్నాసిస్‌లో ఇంకా ఏమైనా చేయవచ్చా?'' తల్లి ప్రశ్నించింది.

"ఎన్నో మిరకిల్స్ చేయవచ్చు. పేరు మరచిపోయేటట్లు చేయవచ్చు. దానినే హిప్నాటిక్ ఆమ్నేషియా అంటారు. తిరిగి తన పేరు గుర్తుకు తెచ్చేవరకూ అసలు పేరే జ్ఞాపకం రాదు. మరొకరకమైన ప్రక్రియ వుంది. దానినే సెల్ఫ్ హిప్నాసిస్ అంటారు.

"అంటే ఏమిటి డాక్టర్?'' తండ్రి అడిగాడు.

"అంటే...ఒకరకమైన మెడిటేషన్ వంటిది. బాగా టెన్షన్‌గా వున్నప్పుడు బాగా నెర్వస్‌గా ఫీలయినప్పుడు ఇది చాలా ఉపకరిస్తుంది. ఆపద సమయాల్లో హార్ట్‌బీట్ కంట్రోల్ చేస్తుంది. బిపి పెరగకుండా కాపాడుతుంది. ప్రాణాపాయకరమైన పరిస్థితిలో కూడా హార్ట్ ఫెయిల్ కాకుండా, నెర్వస్ బ్రేక్ డౌన్ కాకుండా, ప్రాణం పోకుండా కాపాడుతుంది.''

"అలా బ్రతికినవారెవరైనా వున్నారా డాక్టర్?'' తల్లి ఆశ్చర్యం వెలిబుచ్చింది.

"నేను చూచిన సజీవ సంఘటన చెబుతాను వింటారా?''

"తప్పకుండా వింటాము డాక్టర్'' ఇద్దరూ ముక్త కంఠంతో అన్నారు.

"బాబు సంభాషణలన్నీ వింటున్నాడు. ముఖాలు మార్చి మార్చి చూస్తున్నాడు.

"సుమారు ముప్పై సంవత్సరాల వయసున్న యువకుడు ఓ మహాశివరాత్రినాడు హడావుడిగా సికింద్రాబాద్ ప్లాట్‌ఫాం మీదకు పరుగెత్తుకుంటూ వచ్చాడు. అతను భువనేశ్వర్ వెళ్ళే కోణార్క్ ఎక్స్‌ప్రెస్ ఎక్కాలి. అప్పుడే అది బయలుదేరింది. అతను కూడా ట్రైన్‌తోపాటు పరుగెడుతున్నాడు. ఒక చేత్తో బ్రీఫ్, మరో చేత్తో కదిలే కంపార్ట్‌మెంట్ రాడ్ పట్టుకోవాలనే తపన.

ఇంతలో వాకిలి దగ్గర ఓ వ్యక్తి చేయి అందించాడు. కంపార్ట్‌మెంట్ రెండో మెట్టు ఎక్కబోయేంతలో అతను చేయి వదిలేసాడు. ఫలితం... ఆ యువకుడు కంపార్ట్‌మెంట్ క్రిందకు వెళ్లిపోయాడు. కుడి కాలు రైలు పట్టాపై ఉంది. మనిషి రెండు పట్టాల మధ్యకు వెళ్లిపోయాడు. క్షణం సగంలో కుడి పాదం చీలమండ మీదుగా ట్రైన్ చక్రం వెళ్లిపోయింది.''

ఆ గదిలో వాతావరణం స్తంభించిపోయింది. సూది వేస్తే వినిపించేంత నిశ్శబ్దం. ముఖ్యంగా శ్రోతల్ని ఆకట్టుకున్నది ఆయన సంఘటన చెప్పే తీరు.

"కాలు తెగిపోయిందని తెలుసు, రక్తం ధారగా ప్రవహిస్తోందని తెలుసు. తాను పట్టాల మధ్యనున్నానీ తెలుసు. తన మీద నుండి కంపార్ట్‌మెంట్‌లు ఒక దాని తరువాత మరొకటి వెళ్లిపోతున్నాయని తెలుసు. ఆ సమయంలో అతను మరణించకుండా రక్షించింది సెల్ఫ్ హిప్నాసిస్. 'నాకేమీ కాలేదు...నాకేమీ కాలేదు...నాకేమీ కాలేదు' అని సజెషన్స్ ఇచ్చుకున్నాడు.

తరువాత ఎవరో హాస్పిటల్‌లో చేర్పించారు. ఆలస్యమైన కారణంగా మోకాలివరకూ కాలు తీసేసారు. అలా అతను మరణం నుండి తప్పుకున్నాడు'' హిప్నాటిస్ట్ ముగించాడు.

"అంటే సెల్ఫ్ హిప్నాసిస్‌లో అంత విశేషముందన్న మాట.''

"కాకపోతే దీనిలో చిన్న ప్రాబ్లెమ్ వుంది. హిప్నాసిస్ నుండి తనకు తానే బయటకు రావాలి. దానికి ఎంతో అనుభవం ఉండాలి. మీరు అప్పుడప్పుడు వస్తూ ఉండండి. బాబును చూపించినట్లు వుంటుంది, విశేషాలు తెలుసుకున్నట్లు వుంటుంది. సెలవ్'' హిప్నటిస్ట్ లేవబోయాడు.

శ్రీమతిని, పిల్లవాడిని బయటకు పంపించి టేబుల్ పైనున్న ప్రిస్క్రిప్షన్ మరచిపోయి మళ్లీ లోపలకువచ్చిన తండ్రి హిప్నటిస్ట్‌ను చూచి నిశ్చేష్టుడయ్యాడు.

హిప్నటిస్ట్ కుంటుకుంటూ అటాచ్‌డ్ బాత్రూంవైపు వెళ్తున్నాడు.

అతని కుడికాలు స్థానంలో ఆర్టిఫిషియల్ జైపూర్ ఫుట్!

## లేటెస్ట్ విశేషం



ఓ గొప్ప పేరున్న హీరో మరో టాలెంటెడ్ హీరోతో కలిసి నటిస్తున్నాడంటే విశేషమే మరి! 'అధిపతి'లో మోహన్‌బాబుతో కలిసి నటించడానికి కారణమేమిటి? మీ ఇమేజ్ తగ్గదా? మీ అభిమానులు పూరుకుంటారా? అని నాగార్జున్ ని అడిగితే.. కూల్‌గా చెప్పిన సమాధానాలివి-

★ ఆ సినిమాలో నాది పవర్‌ఫుల్ క్యారెక్టర్. అది నచ్చే ఒప్పుకున్నాను.
★ పెద్ద బ్యానర్, ఫ్రెండ్‌షిప్
★ నా పాత్రకు తగిన పవర్‌ఫుల్ డైలాగ్స్ వున్నాయి.
★ అప్పుడప్పుడూ ఇలాంటి రిస్కులు కూడా చెయ్యాలనే ఆలోచన రావడం..

## అక్షయ్‌కుమార్ స్టైల్ మారిందా?

ఈమధ్య అక్షయ్ షూటింగ్స్‌లో తిక్క తిక్కగా ప్రవర్తిస్తున్నాడుట. డైరెక్టర్ వేసుకోమన్న కాస్ట్యూమ్స్‌ని రిజెక్ట్ చెయ్యడం, పాత్రకి సంబంధం లేని డైలాగ్స్‌ని చెప్పడం, అవసరం వున్నా లేకున్నా ఫైటసీన్ క్రియేట్ చెయ్యడం ఇలా, వెరైటీగా ప్రవర్తిస్తున్నాడుట. పైగా నా స్టైల్ మారిందని స్టేట్‌మెంట్స్ ఇస్తున్నాడట. అక్షయ్! అసలే తక్కువ అవకాశాలు, అవన్నీ సరిగ్గా చేస్తే ఫ్యూచర్ బావుంటుంది. నీ ఇష్టం మరి!

- విరజ

